ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 15.02.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రానున్న అయిదేళ్లలో పట్టణ ప్రాంత అభివృద్ధికి నాలుగు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.
2. సమకాలీన వాస్తవాలను ప్రతిఫలించేలా యునైటెడ్ నేషన్స్ లో అత్యవసరంగా సంస్కరణలు చేపట్టాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జి శంకర్ పిలుపునిచ్చారు.
3. ఈ రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు, రాష్ట్రపతి ఉపరాష్ట్రపతి ప్రధానమంత్రి దేశప్రజలకు శుభాకాంక్షలు తెలియచేశారు.
4. Icc క్రికెట్ టీ 20 ప్రపంచ కప్ పోటీలో ఈరోజు చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ లు కొలంబొలో ఆడతాయి.

--------------------------

**PM-URBAN CHALLENGE FUND**

లక్ష కోట్ల రూపాయల అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (UCF)ను కేబినెట్ ఆవదించడం పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హర్షం ప్రకటించారు. సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో, ఈ నిధి మార్కెట్ ఫైనాన్స్, ప్రైవేట్ భాగస్వామ్యం పౌరులు కేంద్రంగా అమలయ్యే సంస్కరణలను వినియోగించి, ఉన్నత ప్రమాణాల పట్టణ మౌలిక వసతులను అందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం నగరాలను దేశ ఆర్థిక వృద్ధికి ప్రధాన చోదక శక్తులుగా మారుస్తుందని ఆయన పేర్కొన్నారు. గృహ నిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వ

శాఖ ఆధ్వర్యంలో కేంద్రం ఆధ్వర్యంలో అమలయ్యే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (UCF)కు మొత్తం ఒక లక్ష కోట్ల రూపాయల కేంద్ర సహాయం అందిస్తారు. దృఢమైన, ఉత్పాదక, సమగ్ర వాతావరణ మార్పులకు స్పందించే నగరాలను నిర్మించడం ద్వారా దేశ ఆర్థిక వృద్ధి తదుపరి దశకు పునాది వేయడం ఈ నిధి లక్ష్యం.

ప్రాజెక్టులకు వనరులు సమకూర్చేందుకు అనుకూలంగా మార్చడం. రుణదాతలు, ప్రైవేట్ భాగస్వాముల కోసం రిస్క్ తగ్గించడం ద్వారా ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించే విధంగా UCF రూపకల్పన చేశారు. ఈ నిధి ప్రాజెక్టు వ్యయంలో గరిష్ఠంగా 25 శాతం వరకు మద్దతు ఇస్తుంది. అయితే, కనీసం 50 శాతం ప్రాజెక్టు వ్యయం మార్కెట్ వనరుల ద్వారా సమీకరించాలి, దీని ద్వారా ప్రైవేట్ భాగస్వామ్యానికి స్పష్టమైన మార్గం సుగమం చేస్తారు.ఈ నిధి ఆర్థిక సంవత్సరం 2025-26 నుండి 2030-31 వరకు అమల్లో ఉంటుంది. అవసరమైతే అమలు గడువును 2033-34 ఆర్థిక సంవత్సరానికి పొడిగించవచ్చు. ఈ నిర్ణయం వల్ల రాబోయే ఐదేళ్లలో పట్టణ రంగంలో మొత్తం నాలుగు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని, ఖర్చు చస్తారని ప్రధానమంత్రి చెప్పారు. ప్రభుత్వం 'పీఎం రాహత్' (రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్ హాస్పిటలైజేషన్ అండ్ అష్యూర్డ్ ట్రీట్మెంట్) పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు కూడా ప్రకటించింది. ఈ పథకం కింద, ఏ రహదారిలోనైనా ప్రమాదానికి గురైన అర్హులైన ప్రతి బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుండి ఏడు రోజులపాటు గరిష్ఠంగా ఒక్కొక్కరికి ఒక లక్ష యాభై వేల రూపాయల వరకు క్యాష్‌లెస్ వైద్యం అందిస్తారు. రోడ్డు ప్రమాదం తర్వాత తక్షణ వైద్య సహాయం అందక ప్రాణాలు కోల్పోకూడదనే ప్రభుత్వ సంకల్పాన్ని ఈ నిర్ణయం ప్రతిబింబిస్తుందని రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది. ఆసుపత్రులకు చెల్లింపులు మోటార్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా తిరిగి జరుపుతారని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

**NSD**

---------------------------

**JAISHANKAR - MUNICH – IMEC**

భారత్–మిడిల్ ఈస్ట్–యూరప్ ఆర్థిక కారిడార్ (IMEC) కనెక్టివిటీ, లాజిస్టిక్స్ వాణిజ్యాన్ని నిర్ధారించేందుకు నిర్మిస్తున్నారని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తెలిపారు. నిన్న మ్యూనిక్ భద్రతా సదస్సులో ప్రసంగించిన విదేశాంగ మంత్రి యునైటెడ్ నేషన్స్ లో సంస్కరణలు అత్యవసరమని, అవి ప్రస్తుత భౌగోళిక-రాజకీయ వాస్తవాలను ప్రతిబింబిస్తూ, నేటి ప్రపంచ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఉండాలని అన్నారు.

**S/B - JAISHANKAR**

మన దేశం చమురు కొనుగోళ్ల గురించి మాట్లాడుతూ, యూరప్ ప్రపంచంలోని ఇతర ప్రాంతాల మాదిరిగానే భారతదేశంలోని చమురు కంపెనీలు కూడా లభ్యత, ధర రిస్క్ ని పరిశీలించి, దేశ ప్రయోజనాలకు సానుకూలంగా నిర్ణయాన్ని తీసుకుంటాయని మంత్రి పేర్కొన్నారు. ప్రపంచం మరింత బహుళధ్రువ దిశగా పయనిస్తున్నదని, అనేక స్వతంత్ర స్వయంప్రతిపత్తి కలిగిన నిర్ణయ కేంద్రాలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు.

**NSD**

-----------------------------

**SHIVRAJ-CONGRESS:**

**కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను విస్మరిస్తోందని కేంద్ర మంత్రి** Shivraj Singh Chouhan ఆరోపించారు. దేశంలో గణనీయమైన శతాహయిలో ఆర్థిక అవకాశాలు ఉండగా, కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ అసత్య ప్రచారం, అయోమయం సృష్టించడంలో నిమగ్నమై ఉండడం దురదృష్టకరమని ఆయన అన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ ని జాగ్రత్తగా గమనిస్తున్నాయని చౌహాన్ చెప్పారు.

**S/B – SHIVRAJ**

**NSD**

-----------------------------

**AMIT SHAH**

దేశంలో  తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇవాళ గాంధీనగర్‌లో ప్రారంభించనున్నారు. గుజరాత్ ప్రభుత్వం చేపట్టిన ఈ డిజిటల్ కరెన్సీ కార్యక్రమం ద్వారా ఆహార ధాన్యాల పంపిణీని మరింత పారదర్శకంగా, లీకేజీలు లేకుండా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రెయిన్ ఏటీఎంలు ప్రత్యేక పోషకాహార ప్రచార కార్యక్రమాలు కూడా చేపడతారు. రాష్ట్ర ఆహార భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశ్యంతో ఈ పథకం ప్రారంభిస్తున్నారు.

**NSD**

**----------------------------**

**MAHASHIVRATRI**

మహాశివరాత్రి పండుగను దేశవ్యాప్తంగా ఈరోజు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు। ఈ సందర్భంగా ఉపవాస దీక్షలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు  ఆలయాల్లో రాత్రంతా జాగరణలు నిర్వహిస్తున్నారు. వేలాది మంది భక్తులు పుణ్యక్షేత్రాల్లో పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనూ, దేశంలో అనేక ప్రాంతాల్లో శైవ క్షేత్రాలలో శివరాత్రికి అనేక ఏర్పాట్లు చేశారు.

**NSD**

**----------------------------**

**PREZ-VP-PM-MAHASHIVRATRI**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి తన సందేశంలో, శివకృప దేశ ప్రజలందరిపై ఉండాలని, భారత్ అభివృద్ధి మార్గంలో నిరంతరం ముందుకు సాగాలని ప్రార్థించారు. ఉపరాష్ట్రపతి కాశీ నుండి రామేశ్వరం వరకు ఈ పవిత్ర పండుగ దేశం శాశ్వత అవిచ్ఛిన్న ఆధ్యాత్మిక సంప్రదాయానికి అనంత ప్రతీకగా నిలుస్తుందని

సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులో పేర్కొన్నారు. మహాదేవుడు పార్వతి దేవి ఆశీర్వాదాలతో దేశ ప్రజలకు సంతోషం, సమృద్ధి మంచి ఆరోగ్యం కలగాలని రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి తన సందేశంలో, భగవంతుడి ఆశీర్వాదాలు దేశ ప్రజలందరికీ లభించాలని, దేశం సమృద్ధి శిఖరాగ్రాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా మహాశివరాత్రి పవిత్ర సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మహాశివరాత్రిని విశ్వాసం, తపస్సు ఆత్మపరిశీలనకు ప్రతీకగా అభివర్ణించారు. ఈ పండుగ శివుడి అపార కరుణ, త్యాగం, నియమం సంకల్పబలాన్ని ప్రజలకు గుర్తుచేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మహాదేవుడు దేశ ప్రజలందరికీ ఆనందం, శాంతి సమృద్ధిని ప్రసాదించాలని ప్రార్థించారు.

**NSD**

**----------------------------**

**CRICKET T 20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టీ20 క్రికెట్ ప్రపంచకప్‌లో, భారత్ ఈరోజు తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో సాయంత్రం 7 గంటలకు ఈ మ్యాచ్ జరుగుతుంది. రెండు జట్లు తమ తమ రెండు మ్యాచ్‌లలో విజయం సాధించి 4 పాయింట్లతో సమానంగా ఉన్నాయి. ఇతర మ్యాచ్‌లలో, వెస్టిండీస్ జట్టు ఈ ఉదయం 11 గంటల నుంచి ముంబైలోని వాంఖెడే స్టేడియంలో నేపాల్‌తో ఆడుతోంది. వెస్ట్ ఇండీస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. నేపాల్ కడపటి వర్తలనదేశరీకి 19.2 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేసింది.

**NSD**

**----------------------------**

**WOMEN-CRICKET**

భారత Australia మహిళా జట్ల మధ్య తొలి T20 International క్రికెట్ మ్యాచ్ ఈ మధ్యాహ్నం Sydneyలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ మధ్యాహ్నం 1:45 కి మ్యాచ్ ప్రారంభమవుతుంది.

**NSD**

**----------------------------**

**SUDHIR MP-I**
**15-02-2026**
**SHIVRAJ-CONGRESS**

Union Minister Shivraj Singh Chouhan accused Congress of overlooking the interests of the nation. In a social media post, Mr Chouhan said that now the country is passing through a phase of significant economic opportunities, but it is unfortunate that the Congress and Rahul Gandhi are engaged in spreading lies and confusion. He added that people of the nation are watching everything.

**S/B- SHIVRAJ SINGH CHOUHAN**

**[https://x.com/ChouhanShivraj/status/2022692723325833463?s=20]**

**CB/PRIYA/0422 HRS**

**SWATI DP-I**
**15.02.2026**

**PREZ-VP-PM-MAHASHIVRATRI**

President Droupadi Murmu, Vice President C P Radhakrishnan and Prime Minister Narendra Modi extended wishes to the citizens on the occasion of Mahashivratri.

The President, in her message prayed that the grace of Lord Shiva remain on all citizens and India continues to advance on the path of

progress.

The Vice President in a social media post, said, from Kashi to Rameswaram, the holy festival stands as a living symbol of the nation's eternal and unbroken spiritual tradition. Mr Radhakrishnan wished that the blessings of Mahadev and Goddess Parvati bring happiness, prosperity, and good health to the citizens.

The Prime Minister in his message expressed hope that all the citizens are blessed by Lord Shiva and the country sits enthroned at the peak of prosperity.

Lok Sabha Speaker Om Birla and Home Minister Amit Shah also extended greetings to the people on the sacred occasion of Mahashivratri.

Lok Sabha Spaker Om Birla called Mahashivratri a festival of faith, penance, and self-reflection. He highlighted that the festival reminds the people of Lord Shiva's infinite compassion, sacrifice, restraint, and the power of resolve. Mr Birla said, Lord Shiva teaches the people to maintain patience even in adverse circumstances, to have the courage to turn poison into nectar, and to remain steadfast on the path of truth.

Home Minister prayed that Lord Mahadev may bless every citizen with happiness, peace, and prosperity. <><><>

**SAMARTH/ADITYA/1029 HRS**

**SWATI** **DP-I**
**15.02.2026**

**PM-URBAN CHALLENGE FUND**

Prime Minister Narendra Modi has hailed the approval of one lakh crore rupees-Urban Challenge Fund (UCF) by the Union Cabinet. In a social media post, Mr Modi said, the fund will leverage market finance, private participation and citizen-centric reforms to deliver high-quality urban infrastructure**.** He said, the initiative will make cities the key drivers of the country’s economic growth.

The Urban Challenge Fund (UCF), a Centrally Sponsored Scheme of the Ministry of Home and Urban Affairs with a total Central Assistance of one lakh crore rupees. The Fund aims to build resilient, productive, inclusive and climate-responsive cities, positioning those as key driver of the country’s next phase of economic growth.The UCF is designed to crowd-in private capital by making projects bankable and reducing risks for

lenders and private partners. The Fund supports up to 25 percent of project cost, subject to raising minimum 50 percent of the project cost from market, creating a clear pathway for private participation.

The Fund will be operational from Financial Year 2025-26 to Financial Year 2030-31, with an extendable implementation period up to Financial Year 2033-34.

The move will lead to a total investment of four lakh crore rupees in urban sector in the next five years. It will also mark a paradigm shift in India's urban development approach from grant- based financing to market-linked, reform-driven and outcome-oriented infrastructure creation.
<><><>

**PALLAVI/SAMARTH/SAUMYA/1035 HRS**

**SWATI DP-II**
**15.02.2026**

**MEN'S T20 CRICKET**

In the Men's T20 Cricket World Cup, India will take on Pakistan in a much-anticipated Group A encounter at the R Premadasa Stadium in Colombo this evening. The match is set to begin at 7 PM Indian Standard Time. Both teams have won their opening two matches and are tied at four points each, making today's contest crucial in the race for a place in the semifinals.

In another fixture today, the United States will take on Namibia at the M.A. Chidambaram Stadium in Chennai at 3 PM.**<><><>**

**UK BISWAS/NET/1124**

Union Home Minister Amit Shah will launch India's first Central Bank Digital Currency-based Public Distribution System at Mahatma Mandir in Gandhinagar, today. This digital currency initiative by the Gujarat government aims to make the distribution of food grains more transparent and leak-proof. The event will also mark the introduction of Grain ATMs

and specialized nutrition campaigns to strengthen the state's food security network.

The festival of Mahashivratri is being celebrated across the country today with deep devotion and spiritual fervour. Considered one of the most sacred occasions for devotees of Lord Shiva, the day is marked by fasting, special prayers and night-long worship at temples.

**JAISHANKAR - MUNICH - IMEC**

External Affairs Minister Dr S. Jaishankar said that the India-Middle East-Europe Economic Corridor (IMEC) is meant to ensure connectivity, logistics and trade. Speaking at the Munich Security Conference yesterday, Dr Jaishankar stressed that reforms of the United Nations are urgently required to ensure it reflects contemporary geopolitical realities and remains effective in addressing today’s global challenges. Talking about India’s oil procurement, the Minister said that oil companies in India, as in Europe and other parts of the world, look at availability, cost, and risk and take the decision that they think is in the best interest. He underlined that the world is heading towards greater multipolarity and there will be many more independent or autonomous centres of decision-making.

**S/B- DR S JAISHANKAR**

The External Affairs Minister also engaged with G7 Foreign Ministers at the sidelines of the Munich Security Conference. He reiterated India’s support of the UN@80 agenda, particularly meaningful reform of the UN Security Council. In a social media post, Dr Jaishankar said that he emphasised the country’s role in safeguarding sea lines of communication, serving as a first responder, strengthening port security, and contributing to resilient submarine cable infrastructure. The External Affairs Minister said their conversation brought out the many convergences and shared interests between India and the G7.